ఒక్కేసి పువ్వేసి చందమామ

- శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మొదటి రోజు బతుకమ్మ పండగ
- తీరొక్క పువ్వేసి బతుకమ్మను తయారు చేసిన కాలనీ వాసులు
- ఆటపాటలతో బతుకమ్మను ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో నిమజ్జనం చేసి ప్రసాదం పంపిణీ చేసిన మహిళలు

ఇబ్రహీంపట్నం2తెలంగాణగీతం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 12వార్డు శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ వారి అధ్వర్యంలో మొదటి రోజు బతకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ సంబరాలు నిర్వహించారు.బతుకమ్మ సంబరాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగియనుంది. యువతులు, ముత్తయిదువులు ఆడుతూ పాడుతూ అలరించే అరుదైన పండుగ బతుకమ్మ. ఇది ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగిపొర్లే సమయంలో ఈ పండగ వస్తుంది. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు కొనసాగే ఈ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు నిన్నటి నుండి ఆడపడుచులు సిద్ధమయ్యారు. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటి రోజు బతుకమ్మను ఎంగిలి పువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారి ఇంటి నుంచి పుట్టింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకుంటారు. చివరి రోజు సాయంత్రం ఆడపడుచులు బతుకమ్మను వాకిట్లో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా ఉమ్మడి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరతారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి మానవహారంగా ఏర్పడి పాటలు పాడతారు. తొమ్మిది రోజుల పాటు వీరు రోజు బతుకమ్మలు చేసి ప్రతీ సాయంత్రం వాకిట్లో పెట్టి కలియతిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడుతారు. తర్వాత దగ్గరలో ఉన్న పుష్కరిణి, చెరువులు, కుంటలు, వాగుల్లో నిమజ్జనం చేస్తారు.

ఒక్కేసి పువ్వేసి చందమామ

ఇబ్రహీంపట్నం02తెలంగాణగీతం: బతుకమ్మ' బతుకునిచ్చిన అమ్మ, తెలంగాణ ఆడపడుచులంతా భక్తిగా కొలుచుకునే అమ్మ మా బతుకమ్మ. బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తెలంగాణలోని ప్రతి ఊరూవాడ అందంగా ముస్తాబవుతుంది. తెలంగాణమంతా పువ్వుల కోనేరవుతుంది. తెలంగాణ ఆడబిడ్డలు ఆడుతూ పాడుకునే బతుకమ్మ పాట కేవలం పాట కాదు. బతుకు విలువ నేర్పే పాఠాలు అని పెద్దలు అంటారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 12వ వార్డులో శ్రీ సిద్ధి వినాయక మహిళ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాల్లో తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి మహిళలు, పిల్లలు ఆడిపాడుతున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో ఎక్కడ చూసిన బతుకమ్మ పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచుల గౌరవానికి బతుకమ్మ ప్రతీక అని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా బతుకమ్మ సంబురాలు జరపుకొని తెలంగాణ ప్రతిష్టను ఎల్లలు దాటిస్తారని వ్యాఖ్యానించారు.

మహాత్మ గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం..

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. సత్యం, అహింస సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటీష్ వారిపై పోరాటం చేసి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీ ఆయన సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగుతూ ఆయన నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరిస్తూ గాంధీ కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేయాలన్నారు. నేటి యువతరం గాంధీ జీవన మార్గాన్ని అనుసరిస్తూ దేశ అభివృద్ధి కోసం నిస్వార్ధంగా సేవలు అందించాలని కోరారు. గాంధీ లాంటి గొప్ప నాయకున్ని ఆదర్శంగా తీసుక[illegible] అలవర్చుకోవాలని ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. ఈ [illegible]డాంట్ డిఎస్పీ మురళీ కృష్ణ, సి.ఐ శ్రీనివాస్, ఆర్.ఐ లు [illegible] సిబ్బంది పాల్గొన్నారు.

మునగానూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

హయత్ నగర్ జోన్...

అక్టోబర్ 2 తెలంగాణగీతం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు ఒకటో వార్డ్ లోని ప్రకృతి వనం కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు, కాలనీ వాసులు అందరూ కలిసి బతుకమ్మను తీరొక్కపూవ్వు తెచ్చి బతుకమ్మ పేర్చి అందులో గౌరమ్మని పెట్టి అందరు కలిసి బతుకమ్మ ఆడడం జరిగినది, తెలంగాణ సాంప్రదాయంగా ఆడపడుచులు అందరు కలిసి ఒక దగ్గర చేరి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు అనంతరం బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు, రావుల యాదగిరి గౌడ్ అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఒకటో వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీతమోహన్ గుప్త పాల్గొని గౌరమ్మకి కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ప్రకృతి వనం కాలనీ అధ్యక్షుడు రావుల యాదగిరి గౌడ్, అడ్వైజర్ కందుల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కొమ్మిడి రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రామినేని రాజు, జాయింట్ సెక్రెటరీ చింటూ, ట్రెజరర్ భూపాల్ రెడ్డి, అడ్వైజర్ స్వర్ణలత, మెంబర్స్ శివ, సురేందర్ రెడ్డి, కట్ట శ్రీనివాస్ రెడ్డి, గజ్జి మల్లేష్ యాదవ్, కోటయ్య, నరేష్ నాయుడు, అజయ్ రెడ్డి,రఘు, అశోక్, రవి చందర్, సత్యానంద్,మధు, కుమారస్వామి,సందీప్, కిరణ్ కాలనీ సభ్యులందరూ పాల్గొన్నారు

మంథనిలో ఘనంగా మహత్మ గాంధీ జయంతి వేడుకలు

మంథని : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ అధ్వర్యంలో గాంధీ చౌక్ లో గల మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా నాయకులు అయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ తదితరులు మాట్లాడుతు బ్రిటిష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశానికి వ్యాపారానికి వచ్చి ఈ దేశాన్ని హస్తగతం చేసుకొని ప్రజలను బానిసలుగా చేసి పరిపాలన కొనసాగిస్తున్న క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గాంధీజీ ఎన్నో స్వతంత్ర పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఈ దేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహ దీక్షలు సహాయ నిరాకరణ ఉద్యమాన్నినే చేపట్టి దేశ ప్రజలందరి ఏకతాటికి తీసుకువచ్చి ఈ దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమి కొట్టడంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి మహాత్మా గాంధీ జీ అని అన్నారు. అహింస ద్వారా ప్రపంచం శాంతి కోసం గాంధీ మహాత్ముడు ఎంతగానో కృషి చేశారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎంతగానో కలలుకన్నారని, ఆయన కలలను 73 ,74 సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేసిందన్నారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు శాంతిని నెలకొల్పడానికి కృషి చేస్తున్నారని గాంధీ ఆశయ సాధనలో ముందుకు నడిపిస్తు మంథని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.